May 2016 మే 2016

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties make anarchy Duties without rights make slavery*

- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## కన్నులపండుగగా యూనియన్ ఫెడరేషన్ల జంట మహాసభలు





స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, అఖిలభారత ఎస్.బి.ఐ.స్టాఫ్ ఫెడరేషన్ల సర్వసభ్య సమావేశాలు ఏప్రెల్ 23, 24 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో పరవళ్లు తొక్కే సభ్యుల ఆనందోత్సాహాల మధ్య కన్నులపండుగగా సాగాయి. యూనియన్, ఫెడరేషన్ మహాసభల సంయుక్త ప్రారంభ సమావేశం ఏప్రిల్ 23 ఉదయం ప్రారంభమయింది. సువిశాలమైన గచ్చిబౌలి ఆడిటోరియాన్ని, ప్రవేశమార్గాన్ని, పరిసరాలను రంగురంగుల తోరణాలతో కళాత్మకంగా అలంకరించారు, సందర్భోచిత నినాదాలు ముద్రించిన ఫ్లెక్సీబ్యానర్లు, రంగురంగుల యూనియన్ పతాకాల రెపరెపలతో సమావేశ ప్రాంగణంలో ఉద్యమ చైతన్య దీప్తులు వెల్లివిరిశాయి. సమావేశానికి భారతావని నలుమూలలనుంచి, తెలుగునేల మారుమూల ప్రాంతాలనుంచీ తరలివచ్చిన 6వేలమందికిపైగా ప్రతినిధులు, పరిశీలకులతో ఆడిటోరియం కిక్కిరిసిపోయింది.

మహాసభల ప్రధాన ప్రవేశద్వారం నుంచి ఫెడరేషన్ భాగస్వామ్య యూనియన్ల నాయకులు, గౌరవనీయ అతిథులు, ప్రతినిధులు, పరిశీలకులు, ఉద్యమచైతన్యం ఉరకలువేసే మన యూనియన్ క్రియాశీల, సమరశీల కామ్రేడ్లు ఊరేగింపుగా బయలుదేరారు, ఫెడరేషన్ అధ్యక్షులు కా॥సంజీవ్ కుమార్ బంద్లిష్, మన యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కా॥ ఎమ్.వి.మురళి, కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మ, యు.ఎన్.ఐ.గ్లోబల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బ్రదర్ ఫిలిప్ జెన్నింగ్స్ ప్రత్యేకంగా అలంకరించిన వాహనాన్నధిరోహించి లయబద్ధంగా సాగిన మన క్రియాశీల కామ్రేడ్ల కవాతును తిలకిస్తూ పతాకావిష్కరణవేదికను చేరుకున్నారు. ఆల్ ఇండియా ఎస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేషన్ జిందాబాద్, ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి. జిందాబాద్, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి లాంటి ఉద్యమనినాదాలు మారుమ్రోగే నేపథ్యంలో యూనియన్











విజయగీతికాలాపనల మధ్య ఫెడరేషన్, యూనియన్ పతాకాలను కా॥ సంజీవ్‌కుమార్ బంద్లిష్, కా॥ఎమ్.వి.మురళి ఆవిష్కరించడంతో ప్రారంభసమావేశం లాంఛనపూర్వకంగా మొదలయింది. సభాప్రారంభంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కామ్రేడ్లు ఆలపించిన జాతీయ సమైక్యతా గీతం "మిలేసుర్ మేరా తుమ్హారా", తదితరపాటలు, చిన్నారులు లయబద్ధంగా చేసిన కూచిపూడి నృత్యం సభికులను పరవశింపజేశాయి. మహాసభలకు విచ్చేసిన గౌరవనీయ అతిథులను, కార్మికోద్యమ అధినేతలను ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య వేదిక మీదికి ఆహ్వానించారు. మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ స్వాగతోపన్యాసంతో ఆనాటి మహాసభల సంయుక్త సమావేశం ప్రారంభమైంది.

యూనియన్ నేతలు, బ్యాంక్ ఉన్నతాధికారుల ప్రసంగాల మధ్య విరామ సమయంలో ఫెడరేషన్ మాజీ కార్యవర్గ/ కౌన్సిల్‌సభ్యులను యూనియన్ మాజీ కేంద్ర/వర్కింగ్ కమిటీ సభ్యులను, బ్యాంక్ ఉన్నతాధికారులను సత్కరించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఉద్యోగులకే కాకుండా జాతీయ స్థాయిలో లక్షలాది బ్యాంక్ ఉద్యోగులకు, అధికారులకు అమూల్యమైన సేవలందించి త్వరలో ఉద్యోగవిరమణచేయనున్న ప్రియతమ మహానేత కా॥ ఎమ్.వి.మురళిని ఫెడరేషన్ అగ్రనేతలు, ఫెడరేషన్ భాగస్వామ్య యూనియన్ల నాయకులు, మన యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించినపుడు సభ్యుల ఆనందోత్సాహాలు అవధులు దాటాయి. కా॥ మురళి జిందాబాద్ నినాదాలతో సభాప్రాంగణం మారుమ్రోగింది. ఆహ్వానసంఘ కార్యదర్శి కా॥ ఆర్.శ్రీరామ్ వందన సమర్పణతో జంటమహాసభల సంయుక్త ప్రారంభ సమావేశం విజయవంతంగా ముగిసింది.

ఏప్రిల్ 24న యూనియన్ మహాసభ రెండవరోజు ప్రతినిధుల సమావేశం ఉదయం 10.30 గం.లకు ప్రారంభమయింది. ఆడిటోరియం ప్రవేశద్వారం నుంచి యూనియన్ అధ్యక్షులు కా॥ ఎమ్.వి. మురళి, ప్రధానకార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ వేలాదిమంది యూనియన్ కార్యకర్తలతో ఊరేగింపుగా సమావేశానికి తరలివచ్చారు. కా॥ ఎమ్.వి. మురళి అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం కొనసాగింది. యూనియన్ సభ్యుల అకాలమరణం సంభవించినప్పుడు వారి కుటుంబ సభ్యులకిచ్చే సహాయ నిధిని ప్రస్తుతం ఉన్న రూ.20,000/- నుంచి 30,000/-కు, సభ్యుల ఉద్యోగవిరమణసందర్భంగా ఇచ్చే గిఫ్ట్ మొత్తాన్ని రూ.5,000/- నుంచి 8,000/-లకు పెంచాలన్న ప్రధాన కార్యదర్శి ప్రతిపాదనను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రతిష్ఠాత్మకమైన మన ఫెడరేషన్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మను మనసారా అభినందించే తీర్మానాన్ని కా॥ ఎమ్.వి.మురళి ప్రతిపాదించగా సభ్యుల కరతాళధ్వనులమధ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. యు.ఎన్.ఐ.గ్లోబల్ యూనియన్ ఏ.పి.ఆర్.ఓ. ప్రాంతీయ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులుగా కూడా కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మను ఫెడరేషన్ నామినేట్ చేసిన విషయాన్ని సభాధ్యక్షులు సమావేశంలో ప్రకటించారు.

భోజనవిరామం తరువాత ఏప్రిల్ 30న ఉద్యోగవిరమణ చేయనున్న మనప్రియతమ అధ్యక్షులు కా॥ ఎమ్.వి.మురళి సత్కారవేడుకలు మొదలయ్యాయి. కా॥ ఎమ్.వి. మురళితో పాటు వారి సతీమణి శ్రీమతి నాగమణి కూడా వేదిక నలంకరించారు. కా॥ మురళి సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలోని వివిధ దశలను కళ్లకు కట్టినట్లు వివరించే ఆడియో విజువల్ ప్రదర్శన సభ్యులను బాగా ఆకట్టుకుంది. యూనియన్ ప్రధానకార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ, ఫెడరేషన్ మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కా॥ సి.ఎమ్. భాస్కరన్, యూనియన్ మాజీ అధ్యక్షులు కా॥ డి.ఎస్.ఎన్.రాజు, కా॥ పి. నందకిషోర్, కా॥ కె.ఎస్. రామచంద్రరావు, ఎస్.బి.ఐ.ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగ్యుల సంక్షేమ సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కా॥ జి. శంకర్, సర్కిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ జి.సుబ్రమణ్యం తదితర నేతలు కా॥ మురళి సుదీర్ఘకాలం బ్యాంకింగ్ రంగ కార్మికోద్యమానికి నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. ముఖ్యంగా 10వ వేతన సవరణఒప్పందాన్ని ఉద్యోగులకు అత్యంతప్రయోజనకరంగా సాధించడంలో కా॥ మురళి నిర్వహించిన చిరస్మరణీయ పాత్రను సభ్యులు వేనోళ్ల ప్రశంసించారు. తనకు జరిగిన ఘనసత్కారానికి బదులిస్తూ అసంఖ్యాక యూనియన్ సభ్యులు తన మీద అచంచల విశ్వాసముంచి, మద్దతు ప్రకటించి సహాయ సహకారాలు అందించినందువల్లే ఎన్నో ఘనవిజయాలు సాధ్యమయ్యాయని చెబుతూ కా॥ మురళి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# "అభివృద్ధి నిరోధక ఆర్థిక సంస్కరణలను ప్రతిఘటించడానికి విస్తృతప్రజోద్యమాన్ని నిర్మించండి"

**- కా॥ ఎమ్.వి. మురళి**

దేశవ్యాప్తంగా వివిధరంగాలకు చెందిన లక్షలాది మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ట్రేడ్ యూనియన్లన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక ఆర్థిక సంస్కరణలను ఒక్కొక్కటిగా అమలు జరుపుతూ వస్తోంది. పార్లమెంటులో పూర్తిమెజారిటీ సాధించిన ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల అభివృద్ధి నిరోధక విధానాల అమలులో వేగాన్ని మరింత పెంచింది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలన్న ఏకైక ధ్యేయంతోనే అవి బాగా బలహీనపడ్డాయనీ, లాభదాయకంగా మనుగడ సాగించలేని స్థితిలో ఉన్నాయనీ ప్రభుత్వమే ప్రచారం సాగిస్తోంది. దేశ ఆర్థిక సార్వభౌమత్వానికే ప్రమాదకరంగా తయారైన ఈ చర్యలను అడ్డుకోవడానికి కేవలం బ్యాంకింగ్‌రంగ ఉద్యోగులు, అధికారులనే కాకుండా అసంఘటిత కార్మికులతో సహా దేశవ్యాప్తంగా అన్ని రంగాలకు చెందిన శ్రమజీవులను ఏకంచేసి విస్తృత ప్రజోద్యమాన్ని నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ అలాంటి ఐక్య ప్రజోద్యమంలో విద్యావంతులైన బ్యాంక్ ఉద్యోగులు అగ్రగామి పాత్ర నిర్వహించాలనీ ఏప్రిల్ 23న హైదరాబాద్‌లో జరిగిన మన యూనియన్, ఫెడరేషన్‌ల సర్వసభ్య సమావేశాల సంయుక్త ప్రారంభసభలో ప్రసంగిస్తూ యూనియన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ ఎమ్.వి. మురళి ఉద్ఘాటించారు. తాను సారధ్య బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో తనకు అన్ని విధాలైన సహాయ సహకారాలు అందించిన యు.ఎఫ్.బి.యు. భాగస్వామ్య సంఘాలు, ఎస్.బి.ఐ.స్టాఫ్ ఫెడరేషన్, ఎస్.బి.ఐ.స్టాఫ్ యూనియన్ల నాయకులకు, సభ్యులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

సభాప్రారంభంలో మన ప్రియతమ యూనియన్ ప్రధానకార్యదర్శి, ఆహ్వాన సంఘం ఛైర్మన్ కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ సువిశాల భారతావని నలుమూలలనుండి మహాసభలో పాల్గొనడానికి తరలివచ్చిన వేలాదిమంది డెలిగేట్లకు, పరిశీలకులకు బ్యాంకింగ్ రంగ కార్మికోద్యమ అగ్రశ్రేణినేతలకు హార్థిక స్వాగతం పలికారు.

అఖిలభారత ఎస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు కా॥ సంజీవ్ కె.బండ్లిష్ తమ అధ్యక్షోపన్యాసంలో మహా సభల నిర్వహణకు అపూర్వమైనరీతిలో అద్భుతమైన ఏర్పాట్లు చేసిన సభానిర్వాహకులను ఘనంగా అభినందించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన హానికరమైన ఆర్థిక విధానాలను ప్రస్తుత ప్రభుత్వం మరింత శీఘ్రగతితో అమలు చేయడానికి ప్రయత్నిస్తోందనీ, కార్మిక హక్కులను కాలరాచేవిధంగా కార్మికచట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తోందనీ, ఈ పెనుసవాళ్లను ఎదుర్కోడానికి బ్యాంక్ ఉద్యోగుల ఐక్యతను మరింత పటిష్ఠం చేయడానకి ఈ మహాసభ దోహదం చేస్తుందని కా॥ బండ్లిష్ తెలిపారు.

సభాప్రారంభకులుగా విచ్చేసిన కేంద్ర కార్మిక, ఉపాధిశాఖామాత్యులు శ్రీ బండారు దత్తాత్రేయ ప్రసంగిస్తూ ఎస్.బి.ఐ.స్టాఫ్ యూనియన్, స్టాఫ్ ఫెడరేషన్లు ఉద్యోగుల హక్కుల కోసం పోరాడడమేకాకుండా సునామి, హుద్ హుద్ తుఫాను లాంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పునరావాస కార్యక్రమాల్లో కూడా అమూల్యమైన సేవలందించాయని ప్రశంసించారు. ఎస్.బిఐ. ఉద్యోగ సంఘాలు రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థల్లా కాకుండా స్వతంత్రంగా వ్యవహరించి నందువల్లే ఇతర సంఘాలకు లేని విశ్వసనీయతను సొంతంచేసుకో గలిగాయనీ భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఇలాంటి స్వతంత్ర కార్మిక సంఘాలు ఏర్పాటు కావాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.బి.ఐ. డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశ్విని మెహ్రా ప్రసంగిస్తూ ఉద్యోగుల సంక్షేమం, బ్యాంక్ పురోభివృద్ధి అన్న రెండు లక్ష్యాల మధ్య సమన్వయం సాధించడం ద్వారా కామ్రేడ్ ఎమ్.వి.మురళి బ్యాంకింగ్ రంగ కార్మికనేతల్లో తమ విశిష్టతను చాటి చెప్పారని ప్రశంసించారు. ట్రేడియూనియన్లకు, యాజమాన్యానికీ మధ్య సంఘర్షణాత్మక విధానాలకు కాలం చెల్లిపోయిందనీ ఉభయపక్షాలు సామరస్యపూర్వకంగా వ్యవహరిస్తూ ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో సమస్యల పరిష్కారానికి కృషిచేసే నూతన శకం ఆరంభమయిందనీ, యూనియన్, ఫెడరేషన్ల నూతన నాయకత్వం ఆదిశలో కృషి చేయడంద్వారా సత్ఫలితాలు సాధిస్తుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

యు.ఎన్.ఐ.గ్లోబల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బ్రదర్ ఫిలిప్ జెన్నింగ్స్ మాట్లాడుతూ ప్రపంచమంతా ఒకే ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటున్న ప్రస్తుత తరుణంలో బలమైన ప్రపంచ కార్మిక సమాఖ్య ఆవిర్భవించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. విశ్వవ్యాప్తంగా ఆర్థికరంగ యూనియన్లను ఏకం చేయడం ద్వారా యు.ఎన్.ఐ.గ్లోబల్ యూనియన్ ఆ దిశలో పెద్దముందడుగు వేయగలిగిందని ఆయన తెలిపారు. ఎస్.బి.ఐ ఉద్యోగులు పెన్షన్ సమస్యల మీద నిరవధిక సమ్మె సాగించినపుడు వారికి మద్దతుగా యు.ఎన్.ఐ. గ్లోబల్

యూనియన్ అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టి భారత ప్రధానికి వివిధ దేశాల ట్రేడ్ యూనియన్ల నిరసనను తెలియపరచిందని బ్రదర్ ఫిలిప్ జెన్నింగ్స్ వివరించారు. ద్వైపాక్షిక సంప్రదింపులు జరపడంలో అపారమైన అనుభవాన్ని, అసాధారణనైపుణ్యాన్ని గడించిన కామ్రేడ్ ఎమ్.వి. మురళి బ్యాంక్ ఉద్యోగులకు మెరుగైన వేతనాలు, సర్వీసుకండీషన్లు సాధించడం ద్వారా వారి హృదయాల్లో శాశ్వత స్థానం సాధించుకోగలిగాడని ఆయన ప్రశంసించారు.

ఎస్.బి.ఐ. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీహర్ దయాల్ ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ ఆస్తులకు సంబంధించి హైదరాబాద్ సర్కిల్ దేశంలో ద్వితీయ స్థానాన్ని సాధించడంలో స్టాఫ్ యూనియన్ నిర్వహించిన పాత్ర విస్మరించడానికి వీలులేనిదని చెబుతూ బ్యాంక్ అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారాన్ని అందించిన సర్కిల్ యూనియన్ నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. బ్యాంకింగ్ పరిశ్రమ సంక్షోభపరిస్థితుల నెదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో బ్యాంక్ యూనియన్లు, యజమాన్యాలు సమన్వయపూర్వకంగా వ్యవహరిస్తూ సవాళ్లను అధిగమించాలని యు.ఎన్.ఐ.ఏ.పి.ఆర్.ఓ. డైరెక్టర్ బ్రదర్ ప్రియలాల్ కోరారు. ఎన్.సి.బి.ఇ.అధ్యక్షుడు కా॥ వినిల్ కుమార్ సక్సేనా ప్రసంగిస్తూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అనవసర ఆవేశాలకు లోనుకాకుండా తన ప్రశాంత, గంభీర వ్యవహార శైలితో సమస్యలకు సరైన పరిష్కారాలను సాధించడం ద్వారా కా॥ ఎమ్.వి. మురళి నేతలకే నేతగా జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతుల నార్జించారని తెలిపారు. అఖిలభారత ఎస్.బి.ఐ. ఆఫీసర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ వై. సుదర్శన్ మాట్లాడుతూ పదవ వేతన సవరణఒప్పందంలో భాగంగా బ్యాంకింగ్ పరిశ్రమస్థాయిలో రిటైరైన ఉద్యోగులకు కూడా వర్తించే విధంగా మెరుగైన వైద్య బీమా పథకాన్ని సాధించడంలో కామ్రేడ్ మురళి చిరస్మరణీయమైన పాత్ర నిర్వహించారని తెలిపారు.

ఎస్.బి.ఐ.పెన్షనర్ల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కా॥ ఏ. రమేష్‌బాబు, సర్కిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ జి.సుబ్రమణ్యం, యు.ఎఫ్.బి.యు.ఛైర్మన్ కా॥ కె.కె.నాయర్, ఎస్.బి.ఐ.ఎస్.సి./ఎస్.టి. ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి ఎన్. అరవిందకుమార్ తదితర నాయకులు ప్రసంగిస్తూ బ్యాంక్ ఉద్యోగులకు కామ్రేడ్ మురళి వివిధ హోదాల్లో అమూల్యమైన సేవలందించడం ద్వారా భావితరాలకు స్ఫూర్తిదాయక నేతగా నిలిచారని అభినందనలు తెలియజేశారు.

అత్యంతవ్యయ ప్రయాసలకోర్చి ఫెడరేషన్ మహాసభను విజయవంతంగా నిర్వహించడానికి ఘనమైన ఏర్పాట్లు చక్కటి వసతి సదుపాయాలు కల్పించినందుకు హైదరాబాద్ సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మ అధ్యక్షతన ఏర్పాటైన ఆహ్వాన సంఘానికి, యూనియన్ నాయకత్వానికి, రేయింబవళ్లు అవిశ్రాంతంగా శ్రమించిన యూనియన్ కార్యకర్తలకు ఫెడరేషన్ నాయకత్వం హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసింది.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| ఏ. లోక్‌రాజ్ | NRI, హైదరాబాదు | 5,116/- |
| యస్. లక్ష్మీదేవమ్మ | కొల్లాపూర్ | 5,116/- |
| పి. కృష్ణమూర్తి | కనగనపల్లి | 5,000/- |
| పి. శిరీష | శ్రీకాకుళం, RBO | 2,116/- |
| ఏ. మనోహర్‌రెడ్డి | నగరి | 2,016/- |
| యం. విజయశాంతి | కంకిపాడు | 2,000/- |
| ఎన్. నరసయ్య | జగిత్యాల ADB | 1,116/- |
| యం. రాజేంద్రప్రసాద్ | ప్రొద్దటూరు | 1,116/- |
| కె. భారతి | పూల్‌బాగ్, VZM | 1,116/- |
| ఏ. ప్రవీణ్ రెడ్డి | ఇబ్రహీంపట్నం | 1,000/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

## FASCINATING FACTS

- It took Leonardo Da Vinci 10 years to paint Mona Lisa
- The most common disease is tooth decay
- Avocados have the most calories of any other fruit
- American's eat 18 billion hot dogs a year
- Emus can't walk backwards
- The average person goes to the toilet 6 times a day
- Jack is the most common name in nursery rhymes
- There are 7 points on the Statue of Liberty's crown
- The most common time for a wake up call is 7am
- Giraffes has the highest blood pressure of any animal
- Blue and white are the most common school uniform colors
- Ostriches have a 14 meter (46 foot) long small intestine
- Your foot is the most common body part bitten by insects
- The shell is 12% of an eggs weight
- The longest time a person has been in a coma is 37 years



సభా ప్రాంగణప్రవేశ ద్వారాలు



నాయకులకు సాదర ఆహ్వానం



డప్పుల కోలాహలంలో సభ్యుల నృత్యాలు



డప్పులతో ఊరేగింపు



బంటింగ్స్‌తో అలంకరింపబడిన సభా ప్రాంగణము



పతాకావిష్కరణ



ఫోటో ఎగ్జిబిషన్



సభాప్రాంగణానికి విచ్చేస్తున్న ఆహ్వానితులు




సభావేదిక



సభ్యులతో నిండిన సభ



కామ్రేడ్స్‌తో కళకళలాడుతున్న సభాప్రాంగణం



జాతీయ సమైక్యతా గీతాలాపన



నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన



ప్రార్థనాగీతం



ప్రార్ధనలో పాలుపంచుకొన్న సభ్యులు



రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ కా॥ శర్మను ఆహ్వానిస్తున్న కార్యదర్శి కా॥ శ్రీరామ్



కా॥ బండ్లిష్‌ను ఆహ్వానిస్తున్న కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, కా॥ శ్రీరామ్



కా॥ ఎం.వి. మురళిని ఆహ్వానిస్తున్న కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, కా॥ శ్రీరామ్



శ్రీ అశ్వినీమెహరా గారికి సన్మానం



బ్రదర్ ఫిలిప్ జెన్నింగ్స్ గారికి సన్మానం



శ్రీ హరదయాల్ ప్రసాద్ గారికి సన్మానం



బ్రదర్ ప్రియాలాల్ గారికి సన్మానం



కా॥ వినీల్ సక్సేనా గారికి సన్మానం



ముఖ్య అతిథిని ఆహ్వానిస్తున్న ప్రధాన కార్యదర్శి



శ్రీ బండారు దత్తాత్రేయ గారికి సన్మానం



సభా ప్రవేశ ద్వారాము




ప్రసంగిస్తున్న కా॥ ఎం.వి. మురళి




ప్రసంగిస్తున్న కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ




ప్రసంగిస్తున్న డిఎండి & సిడిఓ శ్రీ అశ్వనీ మెహరా



ప్రసంగిస్తున్న బ్రదర్ ఫిలిప్ జెన్నింగ్స్



ప్రసంగిస్తున్న ఎన్.సి.బి.ఇ. అధ్యక్షుడు కా॥ వినీల్ కుమార్ సక్సేనా



సభ్యుల జయ జయ ధ్వానాలు




ఫెడరేషన్ కార్యవర్గంచే కామ్రేడ్ మురళి దంపతులకు సన్మానం



కా॥ మురళి దంపతులకు హైదరాబాద్ సర్కిల్ యూనియన్ సన్మానం



ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మను సన్మానిస్తున్న
విజయవాడ మాడ్యూల్ కార్యవర్గ సభ్యులు



ఫెడరేషన్ నూతన అధ్యక్షుడు కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మను
అభినందిస్తున్న కా॥ మురళి



ప్రసంగిస్తున్న ఫెడరేషన్ నూతన అధ్యక్షులు




ఫెడరేషన్ నూతన కార్యవర్గ సభ్యులు





యూనియన్ జనరల్ బాడీ మీటింగుకి రథంపై వస్తున్న కా॥ మురళి, కా॥ శర్మ



యూనియన్ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న జనరల్ సెక్రటరీ





యూనియన్ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు




కా॥ మురళీదంపతులకు సన్మానం



కా॥ మురళికి సన్మానపత్రం అందచేస్తున్న కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ



మీటింగ్ హాల్



మీటింగ్ హాల్

# యూనియన్ ప్రస్తుత, మాజీ కార్యవర్గ సభ్యులకు తదితరులకు సన్మానం


కా॥ డి.ఎస్.ఎన్. రాజు


కా॥ నందకిషోర్


కా॥ రామచంద్రరావు


కా॥ జి.వి.ఎస్. ప్రసాద్


కా॥ రఘువీర్‌కుమార్


కా॥ సీతామనోహర్


కా॥ జె.పి.శర్మ


కా॥ దీనదయాళ్


కా॥ క్రిష్ణకిషోర్


కా॥ ఎస్. శ్రీనివాసశాస్త్రి


కా॥ సురేష్‌బాబు


కా॥ ఎస్.ఎస్. నాయుడు


కా॥ జి.మల్లేశ్వరరావు


కా॥ డానియేల్


కా॥ వి.టి.వి. ప్రసాదరావు

# యూనియన్ ప్రస్తుత, మాజీ కార్యవర్గ సభ్యులకు తదితరులకు సన్మానం


కా॥ ఎన్.ఎ.ఎస్.రాజు


కా॥ అశోక్ రెడ్డి


క్యాటరింగ్ రమేష్‌కు సన్మానం


చార్టెడ్ ఎకౌంటెంట్‌కు సన్మానం


డా॥ జి. సుధీర్


డా॥ మూర్తి మరియు డా॥ విజయ కుమార్


కా॥ సుబ్బారావు, కా॥ రాధాకృష్ణన్


కా॥ శ్రీరామ్


కా॥ పి. భాస్కరరావు










































# అభినందనలు



హైదరాబాదు, కూకట్‌పల్లి ఎన్.ఆర్.ఐ. యూనిట్‌లో సీనియర్ స్పెషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కా॥ పి.వి. రమణమోహన్ కుమారుడు శ్రీ పి.ఎల్. కృష్ణప్రణవ్, ఐ.ఐ.టి. హైదరాబాదులో బి.టెక్ (తృతీయ సంవత్సరం) చదువుతున్నాడు. అంటార్కిటికాకు వెళ్ళిన 35వ ఇండియన్ సైన్టిఫిక్ ఎక్స్‌పెడిషన్ బృందంలో సభ్యునిగా, యువశాస్త్రవేత్తగా కృష్ణప్రణవ్ పాల్గొన్నాడు.

అంటార్కిటికాలోని మైత్రి కేంప్ బేస్‌లో 3 నెలలు ఉండి అతను కొన్ని పరిశోధనలలో పాల్గొనడం జరిగింది. అంటార్కిటికా చాలా ప్రశాంతంగా ఎటువంటి కాలుష్యంలేకుండా చాలా సుందరంగా ఉంటుందని కృష్ణప్రణవ్ తన అనుభూతులను తెలియచేసారు.

అక్కడ డిసెంబరు, జనవరి మరియు ఫిబ్రవరి నెలలో 24 గంటలు వెలుతురుగానే ఉండేదని, ఆకాశాన్ని చూసి ఎంత టైమ్ అయి ఉంటుందనేది చెప్పలేమని, క్యాంప్ బేస్ 'మైత్రి' నుండి పరిశోధన నిమిత్తం ఇతర ప్రదేశాలకు వెళితే ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి రేడియో సెట్స్ ఉండేవని, ఇండియాలో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికి ఇంటర్‌నెట్ సదుపాయం మరియు ఇరిడియమ్ (సాటిలైట్) ఫోన్ సౌకర్యం ఉండేదని తెలిపారు.

అంటార్కిటిక్‌లోని క్యాంప్ బేస్‌లో భోజనానికి అన్ని సదుపాయాలు ఉండేవని, దానితోపాటు బ్రెడ్, బిస్కట్స్, చాక్‌లెట్లు, పచ్చళ్ళు, చిప్స్ వంటివి మరియు రిక్రియేషన్ కొరకు టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, టి.వి.మొదలగునవి అందుబాటులో ఉండేవని తెలిపారు.

అంటార్కిటికా వాతావరణంలో పని చేయడము చాలా కష్టంగా ఉంటుందని, టెంపరేచర్ $-10^{0}$ ఉంటుందని, కొంచము దూరంగా ఉండే ప్రదేశాలు మసక మసకగ కనబడేవని కృష్ణప్రణవ్ తన అనుభవాలను తెలిపారు.

యంగ్ సైంటిస్ట్‌గా 35వ ఇండియన్ సైంటిస్ట్‌గా ఎక్స్ పెడిషన్‌లో పాల్గొన్న కృష్ణప్రణవ్‌ను అభినందిస్తూ, ముందు ముందు ఇటువంటి మరిన్ని కార్యకలాపాలలో పాల్గొనాలని ఆశిస్తూ ఆయనకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకొంటున్నాము.

# కా॥ యం.వి.మురళిగారికి హైదరాబాదు జంటనగర యూనిట్స్ వీడ్కోలు సభ




**అ**ఖిలభారత బ్యాంకు ఉద్యోగుల అగ్రనాయకులు, మన యూనియన్ అధ్యక్షులు కా॥ మావిళ్ళ వెంకట మురళి పదవీ విరమణ సందర్భంగా 2016 ఏప్రిల్ 30న నిర్వహించిన అభినందన మరియు వీడ్కోలు సభ చాలా ఉత్సాహ భరితంగా జరిగింది. ముందుగా, యూనియన్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మన యూనియన్ అధ్యక్ష మరియు ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన వారి పేర్లు మరియు పదవీ కాలము తెలిపే ఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత యూనియన్ హెడ్‌క్వార్టర్స్ నుండి సభ్యుల నినాదాల మరియు జయ జయ ధ్వానాలతో అలంకరించిన జీపులో కా॥ మురళిని భారీ ప్రదర్శనగ ఎల్.హెచ్.ఒ. ఆవరణలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్వాగత పూర్వకంగా ఆహ్వానించారు.

మండువేసవి వాతావరణాన్ని ఒక్కసారిగా ప్రారంభమైన వర్షం చల్లబరిచింది. ఆ చిరు జల్లుల చల్లని వర్ష వాతావరణంలోనే కా॥ మురళికి అభినందన సభా కార్యక్రమం కొనసాగింది.

ముందుగా యూనియన్ హెడ్‌క్వార్టర్స్ ఆ తరువాత హైరాబాద్ మాడ్యూల్-1 కార్యవర్గ సభ్యులు తదుపరి హైదరాబాద్ క్రెడిట్ సొసైటీ సభ్యులు మరియు జంటనగర యూనిట్ కార్యదర్శులు మరియు సభ్యులు వర్షాన్ని ఆశ్వాదిస్తూ కా॥ మురళిని సన్మానించారు.

సన్మాన కార్యక్రమం ముగిసిన తరువాత మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ సభ నుద్దేశించి మాట్లాడుతూ కా॥ మురళిగారి నాయకత్వంలో అంకుఠిత సంకల్పంతో యూనియన్, ఫెడరేషన్‌లు ఉన్నతరీతిలో నిర్వహించబడ్డాయని తెలుపుతూ మన ప్రియతమ దివంగతనేత కా॥ తారక్‌నాథ్ అకాల మరణంతో యూనియన్‌లో ఏర్పడిన కల్లోల వాతావరణాన్ని, భాధ్యతలను చాలా సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని, సర్కిల్‌లో మరియు బ్యాంకు స్థాయిలో మన యూనియన్ ప్రతిష్టను పునరుద్ధరించడానికి అహర్నిశలు శ్రమించారని, హైదరాబాదు సర్కిల్ యూనియన్‌ను ఒక అగ్రగామి యూనియన్‌గా నిలబెట్టారని తెలిపారు. కా॥ మురళిగారి ఆధ్వర్యంలో 10వ వేతన సవరణను అందరికీ ఉపయోగంగా సాధించగలిగారని తెలుపుతూ ఆయన పదవీ విరమణ అనంతరం మన యూనియన్ ఐక్యతను, పటిష్ఠతను నిలబెట్టాలని, ఆ దిశగా అందరూ సహకరించాలని కోరుతూ కా॥ మురళిగారు ఉద్యోగ విరమణానంతర జీవితం సుఖ సంతోషాలతో కొనసాగాలని తెలియచేస్తూ ఆయనకు అభినందనలు, ధన్యవాదాలు తెలియచేసారు.

యూనియన్ అధ్యక్షులు కా॥ యం.వి.మురళి మాట్లాడుతూ యూనియన్‌కు మరియు ఫెడరేషన్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తూ రాబోయే రోజులలో యూనియన్‌ను మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్ళడానికి ప్రతి సభ్యుడు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ గారికి తమ సహాయ సహకారాలు అందచేయాలని, ఎలాంటి పోరాటాలకైన అందరూ సమిష్టిగా ముందు ఉండాలని తన పదవి విరమణ సందేశాన్ని అందచేశారు. ఆయనపై అభిమానంతో ఏర్పాటు చేసిన ఈ సభలో పాల్గొన్న వారందరికి ధన్యవాదాలు తెలియచేస్తూ ఇన్నేళ్లు తనకు యూనియన్‌లో సహాయ సహకారాలందించిన వారందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

మన యూనియన్‌కు కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు కా॥ ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పెట్టిన కొత్త బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తనకు ఈ అవకాశం ఇచ్చిన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ కా॥ మురళిగారికి అభినందనలు, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియచేసారు.

హైదరాబాదు మాడ్యూల్-1 ఉపాధ్యక్షులు కా॥ ఎం. రాధేశ్యాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ సెంట్రల్ కమిటీ, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆహుతులను వేదిక పైకి అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ కె. వేణుగోపాల్ స్వాగతించగా సికింద్రాబాదు రీజనల్ సెక్రటరీ కా॥ డి. ప్రసాద్ వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

ఈ అభినందన సభకు ఘనంగా ఏర్పాట్లు చేసిన రీజనల్ సెక్రటరీలు కా॥ ఏ. మల్లికార్జునరెడ్డి, కా॥ డి. ప్రసాద్ మరియు కా॥ బి. సత్తిరెడ్డిలను సభలో పాల్గొన్న అందరూ అభినందించారు.





# హైదరాబాద్ సర్కిల్ బైపార్టైట్ మీటింగ్ - 2016



హైదరాబాదు సర్కిల్ బైపార్టైట్ మీటింగ్ సర్కిల్ మేనేజ్‌మెంట్ మరియు మన యూనియన్ ప్రతినిధులతో హైదరాబాదు ఎల్.హెచ్.ఒ.గోల్డెన్ జూబ్లీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏప్రిల్ 30, 2016న జరిగింది. మన యూనియన్ అధ్యక్షులు, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ మరియు నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి కా॥ యం.వి. మురళి ఉద్యోగ విరమణతో అనుసంధానం చేస్తూ ఈ సమావేశము ఏర్పాటు చేయబడింది.

ఈ బై పార్టైట్ సమావేశంలో ఉద్యోగులు తమ విధులు నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, దైనందిన సమస్యలు మరియు ఇతర అంశాలమీద చర్చించడం జరిగింది. అవి

1. Shortage of staff at Branches
2. Recruitment of Messengers & Armed Guards
3. Problems related to Cash Department
   a) Security Arrangements
   b) Supply of Note Sorting Machines
   c) Non-adherence of laid down procedures
   d) Problems related to CDMs
   e) Sanction of Gold Loans/empanelment of Gold Loan appraisers
4. Retention of employees beyond working hours and non-payment of overtime.
5. Welfare Activities
   a) Medical Facilities-inadequate medicines in Bank's dispensaries
   b) Holiday Homes
   c) Modernisation of Staff Canteens
6. Delay in Sanction of
   a) Staff Advances
   b) Medical Bills
   c) Extra-Ordinary Leave / Stoppage of salary
7. Implementation of Transfer Policy
8. Issues connected with Branch/Office Premises
   a) Poor Maintenance / Condition - Air conditioning
9. Removal of Special Associates/Chief Associates from passing position
10. Cross selling – Non-implementation of guidelines / instructions
11. Disciplinary Proceedings
    a) Suspension of staff for minor reasons/issues
    b) Disproportionate punishments
12. New Pension Scheme (NPS) – Mismatch in contributions to PRAN A/c.
13. Provision of Staff Quarters
14. HRMS Related Issues
    a) Delay in change of approver
    b) Non-payment of allowances inspite of recommendations from Branch Managers

సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో మనము సర్కిల్ మేనేజ్‌మెంట్ ముందు ఉంచిన సమస్యలమీద విపులంగా చర్చించడం జరిగింది. సర్కిల్ మేనేజ్‌మెంట్ యూనియన్‌తోను, ఉద్యోగులతోను సత్సంబంధాలు కొనసాగించాలనే విషయాన్ని నమ్ముతున్నామని ఈ చర్చల సందర్భంగా తెలుపుతూ మన సర్కిల్ పెర్ఫార్మెన్స్ గడిచిన మూడు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం మెరుగైందని, అందరి ఉద్యోగుల సహకారంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. ఒక బాధ్యతాయుతమైన యూనియన్‌గా మన వైపునుండి కూడా యూనియన్ ఎల్లప్పుడూ మేనేజ్‌మెంట్‌తో సుహృద్భావ మరియు శాంతియుత సంబంధాలు కొనసాగించాలనికోరుకుంటుందని తద్వారా బ్యాంకు అభివృద్ధి మరియు కస్టమర్‌లకు మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందని తెలపడం జరిగింది.

ఈ మీటింగ్‌లో హైదరాబాదు సర్కిల్ మేనేజ్‌మెంట్ తరపున చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ హర్‌దయాల్ ప్రసాద్, జనరల్ మేనేజర్ (నెట్‌వెర్క్-2) శ్రీ అశ్విన్ మెహతా, జనరల్ మేనేజర్ (నెట్‌వర్క్-3) శ్రీ హరేకృష్ణజేనా, జనరల్ మేనేజర్ (ఎమ్.సి.జి.ఆర్.ఒ.) శ్రీ సుబోధ్ బాలకృష్ణ సావంత్, డి.జి.ఎమ్ & సి.డి.ఒ శ్రీ ఆర్.రాధాకృష్ణ, మాడ్యూలు డి.జి.ఎమ్‌లు శ్రీ రాజేష్ కుమార్ (హైదరాబాద్-1) శ్రీ సంజయ్ కుమార్ (హైదరాబాద్-2) శ్రీ అజేయ్ కుమార్ పండిట్ (విశాఖపట్నం) శ్రీ రాజీవ్ కొహ్లి (విజయవాడ) శ్రీ మిహిర్ నారాయణ్ ప్రసాద్ మిశ్రా (గుంటూరు) శ్రీ ఎమ్.బాలసుబ్రమణియన్ (తిరుపతి), ఎ.జి.ఎమ్. (హెచ్.ఆర్) శ్రీ నాగేశ్వరశర్మ, చీఫ్ మేనేజరు (ఐ.ఆర్) శ్రీ సహస్రనామం మరియు అన్ని మాడ్యూల్ చీఫ్ మేనేజర్ (హెచ్.ఆర్)లు పాల్గొన్నారు.

మన యూనియన్ తరపున ప్రెసిడెంట్ కా॥ ఎమ్.వి. మురళి, జనరల్ సెక్రటరీ, కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ, ప్రెసిడెంట్ (డిజిగ్నేట్) కా॥ ఎన్.రాధాకృష్ణన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కా॥ కె.సూర్యనారాయణరాజు, వైస్ ప్రెసిడెంట్‌లు కా॥ కె.ఎస్. రవీంద్రనాథ్, కా॥ ఎం. రాధేశ్యామ్, కా॥ కె. జగన్నాథరావు, కా॥ వి.శ్రీనివాస్, కా॥ వి.వెంకటేశ్వర్లు, కా॥ ఎం.కృష్ణ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కా॥ పి. భాస్కరరావు, కా॥ కె. శ్రీనివాసుడు, కా॥ ఆర్. శ్రీరామ్, కా॥ ఎం.జనార్ధనాచారి, కా॥ పి.ఎల్. ప్రకాష్, కా॥ ఎన్. సాంబశివరావు, కా॥ ఎల్. చంద్రశేఖర్, కా॥ పి. ప్రసాద్, జనరల్ ట్రెజరర్ కా॥ టి.సుబ్బారావు, ట్రెజరర్ కా॥ కె. మురళీకృష్ణ, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు, కా॥ జి.వి.రమణ, కా॥ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి, కా॥ టి.సత్యనారాయణబాబు, కా॥ కె.వేణుగోపాల్, కా॥ కె. శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో మనము మేనేజ్‌మెంట్‌తో చర్చించిన సమస్యల మీద వారు సానుకూలంగా స్పందించారు. కొన్ని సమస్యల మీద వెంటనే పరిష్కరించమని సర్కిల్ మేనేజ్‌మెంట్ వివిధ స్థాయిలలోని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ మేనేజ్‌మెంట్‌కు మన ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అజెండా మీద చర్చలు జరిగిన అనంతరం సర్కిల్ మేనేజ్‌మెంట్ మన ప్రెసిడెంట్ కా॥ ఎమ్.వి. మురళిని ఉద్యోగ విరమణసందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యాజమాన్యం మరియు యూనియన్ ప్రతినిధులు చక్కని అవగాహనతో చర్చలు సాగించడంతో ఈ సమావేశం విజయవంతంగా జరిగింది.